# డా॥ వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం

### వెంకటరామన్నగూడెం-534 101, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

# ఉద్యాన పంటలలో సేంద్రియ వ్యవసాయం

## (సర్టిఫికెట్ కోర్సు)



డా॥ టి.జానకిరామ్
ఉపకులపతి
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం



డా॥ ఎ.ఎస్.పద్మావతమ్మ
డీన్ ఆఫ్ హార్టికల్చర్
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం



డా॥ బి.శ్రీనివాసులు
విస్తరణ సంచాలకులు
డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

### కోర్స్ డైరెక్టర్స్



డా॥ ఇ.కరుణశ్రీ
ప్రధాన శాస్త్రవేత్త,
కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం



డా॥ ఆర్.వి.సుజాత
అసోసియేట్ ప్రొఫెసర్,
ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం

# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం

## హార్టి బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్, ఉద్యాన కళాశాల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం

## సర్టిఫికెట్ కోర్సులలో చేరుటకు దరఖాస్తు ఫారం

1. దరఖాస్తు చేయువారి పేరు :
2. తండ్రి / భర్త / సంరక్షకుడు పేరు :
3. చిరునామా :

పిన్ కోడ్ :

ఫోన్ నెం / సెల్ నెం / ఈ-మెయిల్ :

4. ఆధార్ నెంబరు (కాపీ జతపరచవలెను) :
5. పుట్టిన సంవత్సరం, నెల మరియు తేది :
6. లింగం : పురుషుడు ☐ స్త్రీ ☐ ఇతరులు ☐
7. మాతృభాష: :
8. జాతీయత :
9. సామాజిక వర్గం : ఎస్.సి / ఎస్.టి/బి.సి/ఒబిసి/ఇతరులు
10. విద్యార్హత వివరాలు :
11. ఉద్యోగ సమాచారం :

### స్వీయ ధృవీకరణ

ఈ దరఖాస్తు ఫారంలో పైన తెలిపిన పూర్తి వివరాలు నిజమైనవి. నన్ను నమోదు చేసుకున్న ఎడల, విశ్వవిద్యాలయ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటాను.

దరఖాస్తుదారుని సంతకం

డి.డి.నెం :----------రూ. ------------ తేది:.--------------- బ్యాంకు పేరు.--------------- (లేదా)
యు.పి.ఐ. ట్రాన్సాక్షన్ ఐ.డి. (UPI Transaction ID): --------------- రూ. ---------- తేది:.----------

గమనిక :

1. రిజిస్ట్రేషన్ ఫీ ( రూ.5,000/-) ను డి.డి. లేదా ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా చెల్లింపవలెను.
2. చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీ తిరిగి ఇవ్వబడదు లేదా మరొకరికి బదిలీ చేయబడదు.
3. నమోదు చేయబడ్డ అభ్యర్థులు క్లాసులకు తమ సొంత ఖర్చులతో హాజరు అవ్వాలి.
4. ఆధార్ కార్డు ఫోటోకాపీ ని ధృవీకరించి దరఖాస్తుఫారంలో జతపరచాలి.

# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం

## ఉద్యాన విద్య విస్తృత వ్యాప్తికి సర్టిఫికెట్ (ధృవీకరణ) కోర్సు

## హార్టి బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్, ఉద్యాన కళాశాల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం

మన దేశంలో ఉద్యాన పంటల విస్తీర్ణం రోజు రోజుకూ పెరుగుతూ ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంటుంది. మన దక్షిణ భారతదేశం విభిన్న సాగు వాతావరణాలతో వైవిధ్యమైన పంటలతో మరియు జన్యువనరులతో అనేక రకాలైన ఉద్యాన పంటలను సంవత్సరం పొడవునా ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం మన స్థూల దేశీయ ఉత్పత్తిలో ఉద్యాన పంటలు 31శాతం వాటాతో, పంట విస్తీర్ణంలో 8 శాతం భారత భూభాగాన్ని ఆక్రమించింది. ఉద్యాన పంటల సాగు వలన జీవనోపాధి, రాబడి పెరగడమే కాకుండా విదేశీ ఎగుమతుల ద్వారా మన దేశానికి ఆదాయం పెరుగుటలో తోడ్పడుతుంది. మన దేశంలో ఉద్యాన రంగం ప్రస్తుత తరుణంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రైతులకు మరియు సంబంధిత సంస్థలకు సవాలుగా మారింది. వీటిని ధైర్యంగా ఎదుర్కొని సమర్థవంతంగా పరిష్కరించుకోవాలంటే మారుతున్న కాలానికి మరియు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యను అందిస్తున్న విద్యాసంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు తమ విద్యా ప్రణాళికలలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. జాతీయ విద్యాపథకం 2020 ప్రకారం కేంద్ర ప్రభుత్వం వారు విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా సర్టిఫికెట్ కోర్సులను అందించేందుకు కృషి చేస్తుంది. ఉద్యాన పంటల సాగులో సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యతను పెంచు కోవడం ఎంతో అవసరం. ఇందుకు డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయము ఉద్యాన కళాశాలలో విద్యతో పాటుగా క్షేత్రాలలో శిక్షణలు, ప్రదర్శనలు, సందర్శనలు మరియు అనేక కార్యక్రమాలు చేపట్టి ఈ లక్ష్యాన్ని చేరుకుంటున్నది. ఉద్యాన విద్యను వివిధ వర్గాలలో అనగా రైతులు, మహిళలు, యువకులు, మరెంతో మంది ఆసక్తిగల వారికి అందించే ఉద్దేశ్యంతో ధృవీకరణ కోర్సులను ప్రారంభించింది.

విద్యాలయాలలో, కళాశాలలో మరియు శిక్షణా కేంద్రాలలో ఉద్యాన విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువత, విస్తరణ అధికారులు అలాగే ఉద్యాన పంటల సాగులో నైపుణ్యత మరియు సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనుకుంటున్న వారందరికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కోర్సు ద్వారా అందుకొనే గొప్ప అవకాశం.

- సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి కల్పించడం
- కళాశాలలో ఉద్యాన విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది గ్రామీణ యువతకు, మహిళలకు మరియు రైతులకు విద్యావకాశాలు కల్పించి ఉద్యానసాగు పరిజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాపింపచేయడం
- నూతన మాధ్యమాలు ఉపయోగించి ఉద్యాన సాగు పరిజ్ఞానాన్ని అందించడం
- రాష్ట్ర రైతాంగానికి ఉద్యాన పంటల సమాచారాన్ని మరియు సాంకేతికతను పెంచుకొని అభివృద్ధి చెందే అవకాశం కల్పించడం

### ప్రారంభము కానున్న సర్టిఫికెట్ కోర్సు

ప్రస్తుతం "ఉద్యాన పంటలలో సేంద్రియ వ్యవసాయం" అనే సర్టిఫికెట్ కోర్సు ప్రారంభము కానున్నది. మారుతన్న జీవన శైలి మరియు తరుగుతున్న పోషక ఆరోగ్య భద్రత నేపద్యములో ప్రతి ఒక్కరు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవటం ఎంతో అవసరం. అయితే ప్రస్తుత తరుణంలో రైతులకు సరియైన అవగాహన లేకపోవడం వల్ల మరియు అధిక దిగుబడులు సాధించాలనే ఉద్దేశ్యముతో రసాయనిక ఎరువులు, పురుగు మందులను అధికంగా విచ్చలవిడిగా వాడడం వల్ల వాటి అవశేషాలు ఉద్యాన ఉత్పత్తులలో ఉండడం వలన ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తుంది. అంతే కాకుండా వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయముపై వాటి దుష్పరిణామములు ఇప్పుడు అంతర్జాతీయ సమస్యగా మారినవి. కనుక, సేంద్రియ సాగు భారీ ఎత్తున ప్రపంచమంతటా ప్రోత్సహించబడుతున్నది. ఈ కోర్సులో శిక్షణ పొందిన వారు తమకున్న అవగాహనను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడమే కాకుండా ఇతర రైతులకు ఈ విద్యను అందజేసి వ్యవసాయ అభివృద్ధికి తద్వారా దేశ ప్రగతికి తోడ్పడవచ్చును. కావున ఆసక్తి కలవారు వెంటనే ఈ సర్టిఫికెట్ కోర్సులో తమ పేర్లు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు ఫారం జతపరచడమైనది.

**సర్టిఫికెట్ కోర్సు వివరాలు మరియు నిబంధనలు:**

**సర్టిఫికెట్ కోర్సు :** "ఉద్యాన పంటలలో సేంద్రియ వ్యవసాయం"

**వ్యవధి :** 3 నెలలు

**ఫీజు :** 5,000/-

- తెలుగు వ్రాయగలిగిన మరియు చదవగలిగిన వారై యుండాలి. వయసు పరిమితి లేదు.
- ప్రతి శుక్రవారం తరగతులకు (కాంటాక్ట్ క్లాసులు) హాజరు కావలెను. తరగతులు ఉదయం 9.30 గం॥ల నుండి సాయంత్రం 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
- పాఠ్యప్రణాళిక పుస్తకం ద్వారా కోర్సుకు కావలసిన పరిజ్ఞానాన్ని అందజేసి హార్టి బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ ( ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం) మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం ద్వారా ఆచరణాత్మకంగా శిక్షణలు నిర్వహించబడును.
- కోర్సులో ఒక బ్యాచ్ కు 15 నుండి 20 మంది సభ్యులతో కోర్సు ప్రారంభించబడును. 60% హాజరు తప్పనిసరిగా ఉండవలెను.
- దరఖాస్తు చేసిన వారి వివరాలలో ఏదైనా మార్పులు ఉన్నయెడల తప్పనిసరిగా వెంటనే తెలియపరచవలెను.
- దరఖాస్తు కొరకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌ను (https://drysrhu.ap.gov.in) సందర్శించి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పత్రాన్ని పూర్తిచేసి, Principal Scientist & Course Directors, payable at Union Bank of India, Venkataramannagudem పేరు మీద రు.5,000/- లకు DD తీసి దరఖాస్తుతో పాటు పంపవలెను లేదా ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా (A/c No: 196912010000317 IFSC Code: UBIN0819697) చెల్లించి దరఖాస్తుని నింపి క్రింది చిరునామాకు **21-05-2022** తేదీ లోపు పంపవలెను.
- కోర్సులో భాగంగా పాఠ్యాంశాలు, ప్రయోగాలు, క్షేత్ర సందర్శనలు ఏర్పాటు చేయబడును.
- వసతి మరియు రవాణా ఖర్చులు నమోదు అయిన వారే ఏర్పాటు చేసుకోవలెను.
- ప్రతి కాంటాక్ట్ క్లాస్‌లో క్విజ్‌లు, ఎసైన్‌మెంట్‌లు నిర్వహించి కోర్సు పూర్తి అయిన తరువాత పరీక్ష నిర్వహించబడును. 50% మార్కులు పొందిన వారికి సర్టిఫికెట్ ఇవ్వబడును.

నమోదు:

- ఆసక్తి గలవారు ఉద్యాన విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌ను (https://drysrhu.ap.gov.in) ను సందర్శించి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకొని, పూర్తివివరాలు నింపి ఫీజ్‌తో (Rs.5,000) పాటు క్రింద ఇవ్వబడిన చిరునామాకు **21-05-2022** లోపు పంపగలరు.

**చిరునామా**

ప్రిన్సిపల్ సైంటిస్ట్ & కోర్సు డైరెక్టర్స్
కృషి విజ్ఞాన కేంద్రం, డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం
వెంకటరామన్నగూడెం - 534 101.
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

***మరిన్ని వివరాలకు మా విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను సందర్శించండి***

https://drysrhu.ap.gov.in

వివరములకు ఫోన్. నెం. 7382633692, 9666621341 ను సంప్రదించండి.